# యూరియా కొరత రానీయొద్దు...!

అధికారులను కోరిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

2



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం | 31 జూలై 2025 | పేజీలు : 8



సొంతింటి కల నెరవేర్చేందుకే

# ఇందిరమ్మ ఇండ్ల పథకం

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేత..

పేదల కోసం పరితపించే ఏకైక పార్టీ కాంగ్రెస్...

విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం


ఎమ్మెల్యే మందుల సామెల్

పేజీ 2లో

# ఇంకెన్నాళ్లు...?

- నేతల్లో పెరుగుతున్న అసహనం
- దూరంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి






బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పట్లో తేలేలా కనిపించకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనుకున్న నాయకులు ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ రావడంతో స్థానిక నేతలు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు.

2

# కృష్ణమ్మ పరవళ్ళు

- నిండుకుండలా పులిచింతల
- 13 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- మొదలైన సందర్శకుల తాకిడి
- నాగార్జున సాగర్ నుండి కొనసాగుతున్న వరద ప్రవాహం



**చింతలపాలెం, జూలై 30 (ప్రజా జ్యోతి):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేస్తుండడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది. వడివడిగా పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో జులై నెలలోనే నిండుకుండలా పులిచింతల ప్రాజెక్టు దర్శనమిస్తుంది. కాగా పులిచింతల డ్యాం అధికారులు గేట్లు ఎత్తి దిగువకు నీరు నీటి విడుదల చేస్తుండడంతో పులిచింతలకు సందర్శకుల తాకిడి మొదలైంది. బుధవారం సాయంత్రం 8 గంటల వరకు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 41.4867 టీఎంసీలకు చేరింది. పూర్తి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 172.176 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ...మిగతా 2లో

# సాగర్‌లో పర్యాటకుల సందడి

3




# ఇంకెన్నాళ్లు...?

### నేతల్లో పెరుగుతున్న అసహనం
### దూరంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు
### గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి




**చింతలపాలెం జూలై 30 (ప్రజాజ్యోతి) :**

బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పట్లో తేలేలా కనిపించకపోవడంతో



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనుకున్న నాయకులు ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ రావడంతో స్థానిక నేతలు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులకు కక్కలేక మింగలేక అనే పరిస్థితి ఏర్పడింది. తమ పార్టీ అధికారంలో ఉండగానే స్థానికంగా గెలిచి రాజకీయంగా నిలదొక్కుకోని సత్తా చాటుదామనుకున్న నాయకులు కూడా ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు. స్థానిక ప్రజా ప్రాతినిధ్యం లేకుండా ప్రభుత్వాధికారులే పాలన నడపడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజల సమస్యలను విని పరిష్కరించాల్సిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేకుండా పోవడంతో పాలన కేవలం అధికారుల చేతుల్లోనే పరిమితమైపోయింది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు ప్రజలతో నేరుగా మమేకమయ్యే స్థాయిలో పనిచేస్తాయి. అభివృద్ధి పథకాలు, మౌలిక వసతులు, శుభ్రత, తాగునీరుఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే క్రమబద్ధంగా అమలవుతాయి. పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. సర్పంచుల పదవి కాలం ముగిసి నేటికి 19 నెలలు పూర్తి కావొస్తున్నా స్థానిక సమరం ఎప్పుడో తేలడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చింది. బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం తో పాటు బీసీ రిజర్వేషన్ల అమలు కేంద్ర పరిధిలో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ఎన్నికలు త్వరగా నిర్వహించి స్థానిక ప్రజా ప్రాతినిధ్యం ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.

# సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకం

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేత..**

**పేదల కోసం పరితపించే ఏకైక పార్టీ కాంగ్రెస్...**

**విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**ఎమ్మెల్యే మందుల సామెల్**

**తుంగతుర్తి(నూతనకల్), జులై 30,(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ,పేదల అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తూ సొంతింటి కలను నెరవేర్చి ఎందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో సాయిరాం ఫంక్షన్ హాల్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అంచనా విలువ రూ.20 లక్షల నిర్మించే ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలోని దీర్ఘనపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించే నూతన అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.18 నెలలోనే ప్రజల మన్ననలు పొందుతూ, కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఎనలేని అభిమానం నెలకొందని అన్నారు.బడుగు,బలహీన వర్గాలు కాంగ్రెస్ అండగా నిలవాలన్నారు. గత 10 ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప ,మరెవ్వరూ కూడా బాగుపడలేదని విమర్శించారు. పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్దపీట వేస్తూ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవరావు, స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, పసుల అశోక్, పాల్వాయి నాగరాజు, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, తదితర అధికారులు, నాయకులు ఉన్నారు.



# యూరియా కొరత రానీయొద్దు...!

### అధికారులను కోరిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జులై 30,(ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలో ఆయకట్టు రైతంగానికి యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం లో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డీఎస్పీకే రాజశేఖర్ రాజులతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రకృతి కరుణించి ఎగువన భారీ వర్షాలు కురవడంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుందని అందువల్ల గతం లో కంటే ముందుగానే ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించు కుందన్నారు.ఎరువుల కొరత లేకుండా,బ్లాక్ మార్కెట్ కు తరలి వెళ్లకుండా,దుకాణదారులు రైతులను ఇబ్బందుల గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షిం చాలన్నారు. సాగు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న రైతులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారం చూపుతామన్నారు ఎమ్మెల్యే బిఎల్ఆర్. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జావీద్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

3,01,261 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్ ఫ్లో 3,25174 క్యూసెక్కులుగా నమోదయింది. 13 రేడియల్ క్రస్ట్ గేట్లు 3 మీటర్లు ఎత్తి 3,08,074 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్‌కో ద్వారా ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 16,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండడంతో ప్రాజెక్టు వీక్షించడానికి సందర్శకులు పోటెత్తుతున్నారు.

# పోలీస్ స్టేషన్ అద్దె భవనాన్ని పరిశీలించిన హాలియ సిఐ సతీష్ రెడ్డి

నిడమానూరు, జూలై 30(ప్రజా జ్యోతి):నిడమనూరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ భవనం శిధిలావస్థకు చేరడంతో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనం (పాత కోర్టు) లోకి భవనం ఖాళీ గా ఉండడంతో ఈ భవనం లోకి పోలీస్ స్టేషన్ ను మారుస్తున్నారు.ఈ సందర్భంగా హాలియ సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నిడమనూరు పోలీస్ స్టేషన్ భవనం శిధిలావస్థకు చేరడంతో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోనికి వారం రోజుల్లో పోలీస్ స్టేషన్ మౌలిక సదుపాయాల్లో భాగంగా సిసి పనులు, రంగులు, సీసీ కెమెరాలు, అంతర్గత పనులు చేపడుతున్నారు. హాలియా సీఐ సతీష్ రెడ్డి స్టేషన్ అద్దె భవనాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఉప్పు సురేష్ సిబ్బంది ఉన్నారు



# సాగర్‌లో పర్యాటకుల సందడి

**26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు**

**సాగర్ అద్భుత దృశ్యాలను తిలకిస్తున్న పర్యాటకులు**

**ఇన్‌ఫ్లో,282124 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో310943,క్యూసెక్కులు**

**కృష్ణమ్మ జలధార అందాలను కెమెరాలలో బంధిస్తున్న పర్యాటకులు**



నాగార్జునసాగర్ జులై 30 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది ప్రపంచ



పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్టు గేట్లు 26 తెరిచి రెండవ రోజు కావడంతో ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకించేందుకు పర్యాటకులు భారీగా ఇక్కడికి వచ్చారు, రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ మరియు,ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు సాగర్ అందాల దృశ్యాలను చూసి తిలకించారు,ప్రాజెక్ట్ అందాలను పర్యాటకులు వారి సెల్ ఫోన్ కెమెరాలలో చిత్రాలను బంధించారు,సాగర్ లో ప్రధానంగా ఉన్న పర్యాటక కేంద్రాలు, బుద్ధవనం,సాగర్ ప్రాజెక్టు, ఎత్తిపోతల, అనుపు,ఎత్తిపోతల, కృష్ణానదిలో లాంచి విహారయాత్ర జలాశయం మధ్యలో ఉన్న నాగార్జున కొండకు లాంచి ప్రయాణం,
విజయవిహార్ అతిథి గృహం,న్యూ బ్రిడ్జి,తదితర ప్రాంతాల్లో పర్యాటకులు సందడి చేశారు.సాగర్ జలాశయం లో ఈ సమయంలో పర్యాటక ఆకర్షణగా మారినప్పటికీ,భద్రతా చర్యలను పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు

### ప్రాజెక్టు సమాచారం..

ప్రాజెక్టు,10 గేట్లు,10 అడుగులు,16 గేట్లు 5 అడుగుల మేర ఎత్తడంతో స్పిల్‌వే ద్వారా 264642,క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.జలాశయం పూర్తి నీటి మట్టం 590 అడుగులు కాగా,ప్రస్తుతం 585.90, అడుగులుగా ఉంది,జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.0450, టీఎంసీలు కాగా,ప్రస్తుతం 300.0315, టీఎంసీల నీరు నిల్వ ఉంది.ఇన్‌ఫ్లో, 282124 క్యూసెక్కులుగా ఉండగా,ఔట్‌ఫ్లో
310943 ,క్యూసెక్కులుగా కొనసాగుతుంది, భారీ నీటి విడుదల కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అవసరాలను తీర్చడమే కాక,వరద నియంత్రణకు కూడా దోహదపడుతోంది.





# కుట్టు మిషన్లు బహూకరణ......






మోతె జూలై 30 ( ప్రజా జ్యోతి ):-

మోతె మండల కేంద్రంలోని పద్మక్క టైలరింగ్లో భాగంగా శ్రీ మాతా సేవా సంస్థ హైదరాబాద్ లైన్స్ క్లబ్ ఇనిస్ట్యూట్ వారి ఆధ్వర్యంలో ఎం రమాదేవి, గిరిజా రెడ్డి,కలసి రెండు కుట్టు మిషన్లను అందించారు. అనంతరం ఉచిత కుట్టు మిషన్ కేంద్రం లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షురాలు అధ్యక్షురాలు కుసుమ విజయ,సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పూసోజి పద్మ,రాధిక దేవలపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యానికి హెూల్స్ భరోసా: తుంగతుర్తి సీఐ నరసింహారావు

తుంగతుర్తి, జులై 30,(ప్రజా జ్యోతి):

ప్రజలను చైతన్యం చేయడానికే పోలీసు భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి సీఐ నరసింహారావు చెప్పారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం 'పోలీస్ ప్రజా భరోసా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారావు స్థానిక ఎస్ఐ క్రాంతి కుమార్ సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో సామాజిక అంశాలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల సహకారం లేకుండా పోలీసు, న్యాయవ్యవస్థ పటిష్టంగా పనిచేయడం సాధ్యం కాదని చెప్పారు. ప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ అన్యాయాన్ని సహించకుండా ముందుకు వస్తే పోలీస్ శాఖ మేమున్నామంటూ భరోసా ఇస్తుందని వెల్లడించారు. సమాజంలో యువత మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడకుండా చదువులపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిగా ఉంచామని తెలిపారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. అదేవిధంగా సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాల ప్రాధాన్యతను వివరించేందుకు...! ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు

– జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి కృష్ణవేణి



మిర్యాలగూడ,జూలై30, (ప్రజాజ్యోతి):

తల్లి పాల ప్రాధాన్యతనుమహిళలకు, ప్రజలకు విస్తృతంగా వివరించేందుకు ఆగస్టు మొదటి వారంలో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా మహిళా శిశు,దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు.బుధవారం విలేఖరులతోమాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ నెల 30న మెమో జారీ చేశారనీ తెలిపారు. తల్లి పాలతో శిశు ఆరోగ్యంగాఉంటారని, అదేవిధంగా తల్లి క్షేమంగా ఉంటుందని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు వారం రోజులు చైతన్య పరుస్తుఅవగాహన కల్పించాలని ఆమె కోరారు. చైతన్యం లేని కారణంగా సామాజిక పరిస్థితుల వల్ల తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించలేక పోతున్నారని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు హాస్పిటల్స్ సహకారం తీసుకుని కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఆమె కోరారు.ఆమె వెంట మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఉన్నారు.

# ఈత సరదా... ప్రాణాల మీదికి తెచ్చింది..!

## ఎడమ కాల్వలో వ్యక్తి గల్లంతు

## మరొకరిని కాపాడిన రైతులు



మిర్యాలగూడ రూరల్, జూలై 30,(ప్రజాజ్యోతి):

ఈత సరదా తో గ్రామ శివారులోని సాగర్ ఎడమ కాలువ వద్దకు వెళ్లిన స్నేహితులలో ఇద్దరు కాలువలో కొట్టుకుపోతుండగా సమీపంలోని రైతులు ఒకరిని కాపాడగా మరొకరు గల్లంతైన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు కు చెందిన చౌగాని శంకర్ (38) తన స్నేహితులతో కలిసి జంక్ తండ సమీపంలోని సాగర్ ఎడమకాలువ వద్దకు వెళ్లారు. ఈతరాణి మృతుడు శంకర్ మెట్లపై నీటి అంచున కూర్చోగా, మిగిలిన స్నేహితులు సమీపంలో ఈత కొడుతున్నారు. ఈ క్రమంలో శంకర్ సడన్గా మెట్ల పై నుండి జారి కాలవలో పడిపోవటంతో గమనించిన అతని స్నేహితుడు మల్లేపల్లి రాకేష్ అతనిని కాపాడే ప్రయత్నం చేయగా, కొట్టుకుపోతున్న కంగారులో శంకర్ అతని గట్టిగా పట్టుకోవడంతో ఇరువురు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. గమనించిన సమీప రైతులు కొందరు కాలువలో దిగి రాకేష్ ను ఒడ్డుకు చేర్చారు, శంకర్ కోసం వెతక అప్పటికే ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. సంఘటనపై సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. మృతునికి భార్య జ్యోతి, పది సంవత్సరాల లోపు వయసున్న పాప,బాబు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై లక్ష్మయ్య ను వివరణ కోరగా ఈ సంఘటనపై ఇప్పటివరకు ఫిర్యాదు అందలేదని, గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నేడు సాధారణ గ్రామసభ నిర్వహణ

నాంపల్లి, జులై ,30(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నేడు జులై 31 గురువారం ఉదయం 11:00 గంటలకు మండల ప్రత్యేకాధికారి ఎస్. ఝాన్సీ అధ్యక్షతన 'సాధారణ గ్రామసభ నిర్వహించబడును. ఇట్టి గ్రామసభ నిర్వహణలో పారిశుధ్యం, మంచినీరు, విద్యుత్తు పలు మౌలిక సదుపాయాలపై చర్చ జరపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక పెద్దలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ,యువజన నాయకులు, మహిళా సంఘాలు, ఉద్యోగులు, చేయాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో ఆపరేషన్ లేకుండ నార్మల్ డెలివరి లు చేయాలి



ఉప వైద్య అధికారి డా,శిల్పిని

భువనగిరి,జులై 30(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆపరేషన్ లేకుండా,డెలివరీ లు చేయాలనీ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ లను,ఆదేశించిన యాదాద్రి,భువనగిరి జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా,శిల్పిని ఈ సందర్బంగా అమ్మకు,భరో సో కార్యక్రమం లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ,ఆసుపత్రి ని సందర్శించి, ప్రసవ సేవలు ఎలా జరుగుతున్నాయని డాక్టర్ లను వైద్య సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు.అదే విధంగా మహిళలు ప్రసవ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే పొందాలని అన్నారు. ఈనెలో ప్రసవానికి ఉన్న గర్భిణీ స్త్రీలను ప్రత్యేకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అలాగే బీబీనగర్ గ్రామానికి చెందిన,గుండె విజయ ను కలిసి ప్రత్యేక న్యూట్రిషన్ కిట్ ను అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు అమానుషం

–సామాజిక కార్యకర్త జిల్లేపల్లి వెంకటేశ్వర్లు

మునగాల జులై 30 (ప్రజా జ్యోతి):–

మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు జాగ్రత్త వహించాలని సామాజిక కార్యకర్త జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మునగాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది హేను నెలల నుండి మండలంలోని సమస్య త్మకమైన గ్రామాల్లో అవంచనీయ సంఘటనలు జరగకుండా నిత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యార్థులకు గంజాయి మత్తుపదార్థాల వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ప్రమాదాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ మండల ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలే సామిల్ ,ఈద రావు, లంజపల్లి శ్రీను, తక్కలపాటి సాయికుమార్ , పాషా, పనస శంకర్, దొంగరి అప్పారావు ,నాగరాజు, జిల్లేపల్లి వినయ్, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

## కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్

కోదాడ టౌన్, జూలై 30 (ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల వ్యవసాయ మార్కెట్ వద్ద ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు.హెల్మెట్లు లేకుండా వాహన నడపడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ఒక వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలిపారు. అదే విధంగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా కఠినంగా ఉంటామన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎట్టి పరిస్థితిలో రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దనితెలిపారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరహరి, కానిస్టేబుల్ మోహన్ రావు, చలపతి రెడ్డి, సంజీవరావు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# వర్ర ను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎంసీ



హాలియా,జూలై30(ప్రజా జ్యోతి) :

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మాజీ జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకటరెడ్డిగత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు జారి పడి కాలుకు గాయమై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# స్మశాన వాటికలో వెంచర్ చేసి ప్లాట్లను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి,జులై 30(ప్రజాజ్యోతి)**

బహుజన స్మశాన వాటికల పరిరక్షణ కమిటీ యాదాద్రి భువనగిరి, ముదిరాజ్ కులస్థులకు, ముదిరాజ్ సంఘానికి,చెందిన స్మశాన వాటికను,అక్రమంగా కబ్జా చేస్తున్న,వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం,చేయాలనీ ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని, ప్రభుత్వ ఆసుపత్రి కిఎదురుగా ఉన్న,ముదిరాజ్ కులస్థుల తాతల ముత్తాతల గోరీలను కొంతమంది,గుర్తు తెలియని దుండగులు భూమిని చదును చేస్తున్నారని,ఇట్టి భూమిలో సుమారు 60,కి పైగా గోరీలను తీసివేశారని ఆవేదన వ్యక్తం చేసారు. అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు గా విక్రయించే వారిపై తగిన చెర్యలు తీసుకోవాలని ఒక కమిటీ ని ఏర్పాటు చేసుకొని "లిబహుజన స్మశాన వాటికల పరిరక్షణ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ,అధ్యక్షులు గాపెంట నర్సింహ్మా ముదిరాజ్ ని నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మాజీ మున్సిపల్



చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ ఎనబోయిన జహంగీర్,సాధు విజయ్, గొర్రెంకల శివశంకర్,బీసుకుంట్ల సత్యనారాయణ,ఉడత భాస్కర్,కొల్పుల నాగరాజ్ బీసుకుంట్ల జహంగీర్,దుగ్యల రవి, మాటూరి శ్రీను,షాగంటి నర్సింహా,గుర్రాల మల్లేష్,మాజీ కౌన్సిలర్ దిడికాడి భగత్, బోయిని బాలయ్య,సామల సత్యనారాయణ, కమ్మ వెంకటేష్,బరిగే పాల్గొన్నారు,

# పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**గరిడేపల్లి,జూలై 30,( ప్రజా జ్యోతి):**

మండలంలోని వివిధ పాఠశాలల్లో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని స్వీకరించారు. సభత్య నమోదు కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోదేశి దయాకర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్ర కృష్ణారెడ్డి, బొంత సైదిరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సందీప్ కుమార్, జిల్లా కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజశేఖర్, సాయిలు, వీరస్వామి, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ నూతన కమిటీకి ఎన్నిక.

**పెన్ పహాడ్ మండలం జూలై 30 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నికలో అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శిగా నామ నరసింహారావు ఎన్నికైన సందర్భంగా పెన్పహాడ్ మండల కబడ్డీ క్రీడాకారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కబడ్డీ క్రీడాకారులకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేష్, మహేందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చలకూరి రామకృష్ణ, బాదరబోయిన వెంకన్న, మర్రిపల్లి సీతారాం, రమేష్, వంశీ, ప్రవీణ్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# భూమి కోసం పోరాడుతున్న కవలలు...

## సురేందర్ రెడ్డి కి మేము భూమి అమ్మినం ఏనుగు నారాయణరెడ్డి...

**మోతె జూలై 30 ( ప్రజా జ్యోతి ):**





మండల పరిధిలోని రావిపహాడ్ రెవెన్యూ పరిధిలోని అప్పన్నగూడెం గ్రామం లో ఉన్న 2 ఎకరాల12 గుంటలు భూమి ఏనుగు సింధు బిందు , పులగం నీరజ మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఇది అందరికి తెలిసిన విషయం ఏ . కానీ ఇప్పుడు ఈ భూమి కి సంబంధించి అసలు అమ్మిన వారు ఏనుగు నారాయణ రెడ్డి (సర్వే నంబర్లు 589/ఈ, 590/ఆ ) 1.31 గుంటలు ఏనుగు వీరయ్య (589/ఇ ) 21 గుంటలు కొడుకులు ఏనుగు ఎల్లారెడ్డి , వెంకటరెడ్డి , బక్కారెడ్డి, సంజీవరెడ్డి ఈ రోజున మోతే మండల రెవిన్యూ ఆఫీస్ కి వచ్చి ఎం ఆర్ ఓ పిటీషన్ ఇవ్వడం జరిగింది. వారు ఆ పిటీషన్ ద్వారా తెలియపరిచినది ఏమనగా మేము ఇరువురము మా వారసత్వముగా మాకు వచ్చిన భాగము భూమిని 2005 సంత్సరములో ఏనుగు సురేందర్ రెడ్డి (లేటు) తండ్రి ఏనుగు చిన జానిరెడ్డి (లేటు) కి అమ్మిన్నాము . కానీ అట్టి భూమి పులగం నీరజకి మేము అమ్మినట్టు తప్పుడు పత్రాలు సృష్టించి మండల ఆఫీసర్లను డబ్బు ఆశ చూపించి తప్పుదోవ పట్టించి అక్రమంగా పట్టా చేసుకున్నది .ఇట్టి విషయం ఏనుగు సురేందర్ రెడ్డి బార్య నిర్మల వారసులు ఐనటువంటి ఏనుగు సింధు బిందు మా వద్దకి వచ్చి చెప్పడం జరిగింది. మేము ఈ సందర్భంగా మండల తహసీల్దార్ చెప్పదలుచుకున్నది ఏమనగా పైన చెప్పిన విధంగా మేము ఇట్టి భూమిని ఏనుగు సురేందర్ రెడ్డి కి 2005 సంత్సరంలో అమ్మినాము . కావున మీ మండల ఆఫీస్ లో జరిగిన తప్పులను సవరించి వారి వారసులు ఐనటువంటి ఏనుగు సింధు బిందు పేరుల మీద పట్టా చేపిచ్చి ఇవ్వగలరని మా మనవి. నకిలీ పత్రాలు సృష్టించి అధికారులను డబ్బు తో కొని ఈ భూమి విషయంలో గతంలో కొంత మంది అధికారులు కూడా సస్పేండ్ ఇన్నారు . మళ్లీ ఇప్పుడు కూడా అక్రమాలకు పాలుపడినారు కావున వారి మీద పులగం నీరజ మీద చట్ట పరమైన చరియలు తక్షణము తీసుకోవాలని మేము ఎం ఆర్ ఓ ని కోరుతున్నాము .

# మానవ అక్రమ రవాణా పై ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన,

**మిర్యాలగూడ,జులై 30, (ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా బుధవారం ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఆపరేషన్ ముస్కాన్ టీం,రైల్వే పోలీసు లతో కలిసి నిర్వహించారు. స్టేషన్ లో పనిచేస్తున్న హామాలి కూలీలకు,రైల్వే ప్రయాణికులకు ప్రపంచ మానవ అక్రమ రవాణా పట్ల అవగాహనకల్పి ంచారు. ఈ కార్యక్రమం భాగంగా రైల్వే పోలీస్ ఎస్ఐ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ఈ రోజుల్లో ఎక్కువజరుగుతుం దని,ముఖ్యంగ ా18సంవత్సరాల లోపు బాలబాలికలుఈ అక్రమరవాణాకుగు రవుతున్నారన్నారు. తల్లిదండ్రులుప్రయాణ సమయంలో వాళ్ళ పిల్లల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, వాళ్ళ భద్రతను ఎప్పుడు పర్య వేక్షించాలని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్ళి నప్పుడు తగు జాగ్రత్తలను తీసుకోవాలని వారి రక్షణ పట్ల వాళ్లే తగు జాగ్రత్తలు తీసుకుం టూ ,తల్లిదండ్రులకుసమాచారం ఇవ్వాలని ఎవరైనా మానవ అక్రమ రవాణా కు పాల్పడే అవకాశాలు ఉంటే వెంటనే పోలీస్ 100 ఫోన్ నెంబర్ కి తెలియజేయాలని, సమీపం లోని పోలీస్ లకు తెలియపర చాలని కోరారు. ఈ సందర్భంగా



వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ ,పోలీసుసిబ్బంది,ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం రాము,చైల్డ్ లైన్ టీం లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

**ఆత్మకూర్ ఎం జూలై 30 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండల కేంద్రంలో రైతు మల్గ నరసయ్య వారి గేదె ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కు తాకి కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది దాని విలువ దాదాపు సుమారుగా 80 వేల రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు నరసయ్య వేడుకుంటున్నాడు..



# ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలంటూ...!

# సబ్ కలెక్టర్ కు వినతి చేసిన బిజెపి నాయకులు

**మిర్యాలగూడ, జులై 30,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణంలో అద్దె భవనాలలో కొనసాగుతున్న పలు ప్రభుత్వ కార్యాలయాలు వసతి గృహాలకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటూ బుధవారం బిజెపి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో అద్దె భవనాలలో అరకొర వసతులతో సబ్ రిజిస్టర్ కార్యాలయం నడుస్తుందన్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు కరువయ్యాయన్నారు. మహిళల అత్యవసర పరిస్థితుల్లో కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలు కూడా అద్దె భవనాలలో అరకుర వసతుల నడుమ కొనసాగుతున్నాయన్నారు. మరోవైపు ఎన్ఎస్పి క్యాంపులో అనేక ఖాళీ భవనాలునిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకువస్తే ప్రభుత్వానికి ఖర్చు కూడా తప్పుతుందన్నారు. ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల బొట్టు సోములు, బంటుగిరి, టి కిరణ్, కే యాదగిరి, వనం మదన్మోహన్, దైద రవి, డి నాగరాజు, రమేష్ శ్రీనివాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి

**కోదాడ టౌన్, జూలై 30 ( ప్రజా జ్యోతి):**



ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో అగ్రభాగాన ఉండే ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పక్షాలు స్థానాలను కేటాయించనప్పటికీ ఆర్య వైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని సూచించారు. దాంతో ఆర్యవైశ్యుల సత్తా ఏమిటనేది రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు. అన్ని రాజకీయ పక్షాలు స్థానాల కేటాయింపులో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించేంతవరకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ఆగస్టు 3 న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరికి కోదాడ పట్టణము, మండలము నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ ,వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు, ఓరుగంటి ప్రభాకర్ ,నూనె నాగన్న, పురుషోత్తం ,జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి ,వంగవీటి భరత్ చంద్ర, చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కాళీ మాత విగ్రహా ద్వజస్థంబ ప్రతిష్ఠమరియు కళ్యాణ మహొత్సవం

**నార్కట్ పల్లి, జూలై 30 ( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి స్వార్తి కాలేజి దగ్గర ఉన్న అశోక్ స్వామి నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ కాళీమాత విగ్రహాద్వజ స్థంబ ప్రతిష్ఠ కార్యక్రమంలోబుధవారం రోజున గురిజ అశోక్ స్వామి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వాళ్లకు ప్రతిష్ట చార్యులు బేతోజు సత్యనారయణ శాస్త్ర అర్చకులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు సన్మానం చేసి వేద ఆశీర్వచనం అందించారు వీరశం శంఖుస్థాపన చేసి 3 నెలలో గుడి నిర్మాణం చేసి విగ్రహా ప్రతిష్ట చేయడం చాలా విశేషం అని అన్నారు అతనికి అమ్మవారి అను గ్రహ ఉన్నది అని కొనియాడారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ. రేగట్టె మల్లిఖార్జునరెడ్డి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్యయ్య మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న పుల్లెల అచ్చాలు గౌడ్, జేరి పోతుల భరత్, అయ్యప్ప గుడి చైర్మన్ బెల్లి వెంకన్న,మాంద్ర మాజీ సర్పంచ్ దొండ సౌమ్యరమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టంగుటూరులో రహదారుల సూచిక బోర్డుల ఏర్పాటు

గ్రామ ప్రజల సౌకర్యార్థం బోర్డులను ఏర్పాటు చేసిన మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్




**ఆలేరు, జూలై 30(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి రాకపోకలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం పలు ముఖ్యమైన మార్గాలలో సరికొత్త సూచిక బోర్డుల (సైన్ బోర్డులు)ను గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ కుమార్ ఏర్పాటు చేశారు. టంగుటూరు గ్రామంలోని ప్రధాన కూడలి నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రూ. 30 వేల రూపాయల విలువైన సైన్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. టంగుటూరు నుండి పెంబర్తి, టంగుటూరు నుండి ఆలేరుకు, టంగుటూరు నుండి పటేల్ గూడెం(జాతీయ రహదారి)కు, టంగుటూరు గ్రామంలో వివిధ. గ్రామాలకు వెళ్లే దారులను సూచించే బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇలా ప్రయాణికుల రాకపోకల సౌలభ్యం కోసం సూచిక బోర్డులు ఏర్పాటుచేసిన మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల వెంకటేశ్వర్లు, జాలపు మాధవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి గారు, మాజీ ఉప సర్పంచ్ నీల రామన్న, భూపెల్లి కేశవులు, పిన్నింటి భాస్కర్ రెడ్డి, ఎలగందుల రామరుషి, ఎస్.డి. జాఫర్, ఇక్కిరి శ్రీహరి, కూరాకుల మల్లికార్జున్, సామల సత్య ఋషి, భూపెల్లి సామెలు, దూసరి పాండు, అందే రాములు, చింతకింది నర్సింహులు, దాసి ఏసురుషి, ఎలగందుల శివ, దూసరి వెంకటేష్, కందుల యాదగిరి, భూపెల్లీ రాజు, కల్లెపు రమేష్, మారుజోడు సాగర్, కల్లెపు పెద్ద రమేష్, కల్లెపు నరేష్, భూపెల్లీ శ్రీకాంత్, శాపురం సంపత్, బట్టికాడి శ్రీను, కల్లెపు శ్రీనివాసులు, జూకంటి బాబు, కల్లెపు శేఖర్, కల్లెపు మహేందర్, జూకంటి మదన్, కల్లెపు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల అభివృద్ధికి పాటుపడుతా

**- నూతన అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి**

**భూదాన్ పోచంపల్లి, జులై 30 (ప్రజాజ్యోతి)**



మండలంలో అన్ని గ్రామాలలోని రజకులను ఐక్యంగా ఒకే వేదికపై తీసుకువస్తూ రజకుల సమస్యల కోసం నిరంతరం పోరాడడంతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను రజకులకు అందేలా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఐతరాజు భిక్షపతి గౌరవ అధ్యక్షులు చేరాల ప్రకాష్ గౌరవ సలహాదారులు చింతల శ్రీశైలం ఉపాధ్యక్షులు గోరుగంటి రవీందర్, చేరాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి లింగాల మధు, సహాయ కార్యదర్శి చింతల ఉపేందర్ కోశాధికారి లింగాల సురేష్, గౌరవ సభ్యులు చేరాల నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీత కార్మికుల భద్రత సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం చర్యలు

**బీసీ కులగణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది**

**ప్రజా ప్రభుత్వం లో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు**

**కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్**



**తుంగతుర్తి(తిరుమలగిరి), జులై 30,(ప్రజా జ్యోతి):**

గీత కార్మికుల భద్రత సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం తిరుమలగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీ తో రూపొందించిన కిట్ల ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. బీసీ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం సహకారంతో సేఫ్టీ కిట్ల ను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కుల వృత్తుల కు చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్న తే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కల్లుగీత కార్మికుల ప్రాణాల కు అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని తెలిపారు. ఈత, తాటి చెట్లు పెంచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, బీసీ వెల్ఫేర్ డిపి సీడీ వో శ్రీనివాస్ నాయక్, ఏపీ సీడీ వో సైదులు, తహసిల్దార్ హరిప్రసాద్,బిసి వెల్ఫేర్ అధికారులు అంజయ్య, కరుణాకర్, జ్యోతి, మధు, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరీ,జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య,దాసరి శ్రీను ,కాంగ్రెస్ పార్టీ నాయకులు.... వివిధ మండలాల గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా భూక్యా సంజీవ నాయక్




**అనంతగిరి,జులై30 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా అనంతగిరి మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన భూక్యా సంజీవ నాయక్ నియమితులయ్యారు బుధవారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు జాగృతి కండువా కప్పి జిల్లా అధ్యక్షుడిగా నియమింపజేశారు ఈ మేరకు భూక్యా సంజీవ నాయక్ మాట్లాడుతూ జాగృతి బలోపేతానికి కృషి చేస్తానన్నారు ఆయన నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భూక్యా సంజీవ నాయక్ సమక్షంలో పలువురు మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు జాగృతిలో చేరారని ఆయన ఆధ్వర్యంలో పలు గ్రామాలు, మండలాలకు కమిటీలను నియమించారని తెలిపారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**రాజాపేట, జూలై 30 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గొడిశెల శ్రీరాములు గౌడ్ (45) తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బుధవారం ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన



శ్రీరాములు గౌడ్ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాల పాలై ఎక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కూతురు,కొడుకు ఉన్నారు. ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు ఈ సందర్భంగా కోరారు. కుటుంబానికి సంతాపం తెలిపారు.

# బేగంపేటలో జీవాలకు నీలి నాలుక మందు నివారణ టీకాల పంపిణీ

**రాజాపేట, జూలై 30 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక జబ్బు రాకుండా బుధవారం టీకాల పంపిణీ చేశారు. అదేవిధంగా గొర్రెల మేకల పెంపకదారులకు నీలి నాలుక జబ్బు, కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని, గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాలు, వాటి చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిలబడకుండా చూసుకోవాలన్నారు. సాయంత్రం పూట ఆరున్నర ఏడు గంటల మధ్యకాలంలో గొర్రెల మేకల కొట్టాలలో ఆయిల్ ఆకుతో గాని వేపాకుతో గాని పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు . మేకల, గొర్రెల కొట్టాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి దోమల కాటు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . వారానికి ఒకసారి కొట్టాలలో, పాకలలో పొడి సున్నం చల్లి జాగ్రత్త తీసుకోవాలని. ఈ విధంగా చేయడం వలన నీలి నాలుక జబ్బు, కాలిపుండు జబ్బును నివారించవచ్చని, అదేవిధంగా వర్షం వస్తున్నప్పుడు బురదలో గాని నీటిలో గాని గొర్రెలను మేకలను నడపకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు . గొర్రెల మేకల కాళ్ళు, గిట్టలు నోటి లోపల భాగము నాలుక పొటాషియం పెర్మంగానేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లీసరైన, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో 493 గొర్రెలకు నీలి నాలుక టీకాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ చంద్రారెడ్డి చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే. గోపిరెడ్డి, అటెండర్ శ్రీకాంత్ పాల్గొన్నారు



# కిసాన్ సెల్ రైతులకు అండగా ఉండాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జులై 30 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని రైతులకు కిసాన్ సెల్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల మారుతున్న కాలానికి అనుకూలంగా నూతన పద్ధతులను పాటించే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తూ అండగా ఉండాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కుంభం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి చేతుల మీదగా మండలంలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన ఫకీరు యాదిరెడ్డికి కిసాన్ సెల్ మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్,మహిళా అధ్యక్షురాలు నోముల మమత జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక వెంకటేష్, సామ మోహన్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య పాల్గొన్నారు.



# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులుగా మునుగోడు నుంచి ఇద్దరు

### బచ్చనగోని గాలయ్య యాదవ్, పల్లె శేఖర్ రెడ్డి

### ప్రత్యేక ఆహ్వానితునిగా కురిమిద్ద శ్రీనివాస్, సభ్యులుగా మరో ముగ్గురు ఎన్నిక







**సంస్థాన్ నారాయణపురం, జూలై 30, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులుగా ఇద్దరు, ప్రత్యేక ఆహ్వానితునిగా ఒకరు, కౌన్సిల్ సభ్యులుగా మరో ముగ్గురికి అవకాశం లభించింది. ఈనెల 29న వలిగొండ మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ నాలుగవ మహాసభ జరిగింది. జిల్లా కార్యదర్శిగా మోత్కూర్ కు చెందిన యానాల దామోదర్ రెడ్డి ఎన్నికయ్యారు. మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం నుంచి బచ్చనగోని గాలయ్య యాదవ్ రెండోసారి ఎన్నికయ్యారు. చౌటుప్పల్ మండలం నుంచి మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ని జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలో ప్రత్యేక ఆహ్వానితునీగా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కురిమిద్దె శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. కౌన్సిల్ సభ్యులుగా సంస్థాన్ నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ లను ఎన్నుకున్నారు.

# విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న విద్యాశాఖ



**నాంపల్లి, జులై ,30(ప్రజా జ్యోతి):** మండలంలో విద్యావ్యవస్థను బ్రస్ట్ పట్టిస్తూ ఆటలాడు కుంటున్న జిల్లా, మండల విద్యాశాఖఖాధికారుల పైన చర్యలు తీసుకోవాలని టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నరసింహులగూడెంలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలను అక్రమంగా ఒక మండలం నుంచి మరొక మండలానికి డిప్యూటేషన్ వేశారని, ఆమె నర్సింహులగూడెంలో పాఠశాలలోనే 100% విధులు నిర్వహించాలని, అలా కాకుండా ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్న మునుగోడు మండలంలోని పులిపలుపులలలో విధులు నిర్వహించటం నిబంధనలకు విరుద్ధమని, అక్కడ ఉపాధ్యాయుల అవసరం ఉంటే మునుగోడు మండలంలోనే సర్దుబాటు చేయాలి. కానీ నాంపల్లి మండలం నుండి మునుగోడు మండలానికి సర్దుబాటు చేయవలసిన అవసరం లేదన్నారు. నాంపల్లి మండల విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ఈ విధంగా చేస్తున్నారని, ఈ విషయంపై స్థానిక నాయకులు కూడా స్పందించి మన మండల విద్యా వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి సహకరించాలని వారు కోరారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా ది కీలక పాత్ర: ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, జులై 30,(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య నిర్మాణంలో మీడియా నాలుగవ స్తంభంగా ఉండి తమ పాత్రను పోషించడం గొప్ప విషయమని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విలేకరులు వారిదిగా పనిచేస్తున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ఈనెల 12 వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతి లో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను మాదిగ జర్నలిస్టులు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిత్యం మెరుగైన సమాజం కోసం పరితపించే జర్నలిస్టుల నూతన దారులను వెతుకుతూ దేశ పురోగతిలో పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గీటు రాయిగా పోరాటాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్,డిసిసిబి డైరెక్టర్



గుడిపాటి సైదులు, తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, దాసరి శ్రీను, నియోజకవర్గంలోని వివిధ మండలాల మాదిగ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య మీది... పరిష్కారం చూపే బాధ్యత మాది...!

### అందుకే ప్రత్యేక ప్రజావాణి

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### వృద్ధ దంపతుల పరిస్థితికి చలించి... చెంతచేరి.. సమస్య ఆలకించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, జులై 30,(ప్రజాజ్యోతి):** పాలనా యంత్రాంగంలో మీ సమస్య ఏ శాఖకు సంబంధించినదైనా పరిష్కారం చూపే బాధ్యత మాది అని.... అందుకే ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేశామని నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ అర్). బుధవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజులతో కలిసి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి నుండి వివిధ సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలగడప పరిధిలోని చిన్న క్యాంపుకు చెందిన వృద్ధ దంపతులు వైట్ల నరసింహారావు, దుర్గ మాంబ లు తమ సమస్యను తెలిపేందుకు రాగా నడవలేని వారి స్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వారి వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తమ పేరిట ఉన్న 4ఎకరాల భూమిని,కడుపున పుట్టిన కుమారుడే వారి పేరిట మార్పించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కన్నీటి పర్యంతం కావడంతో చలించిపోయిన ఎమ్మెల్యే స్వయంగా వారి సమస్యను దరఖాస్తు రూపంలో నింపి, సబ్ కలెక్టర్ కు అందజేశారు. 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని దంపతులకు హామీ ఇచ్చారు. సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ



రెవెన్యూ అధికారులను కోరారు. నియోజకవర్గ ప్రజల సమస్య ఏదైనా ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని, సమస్య చెప్తే దరఖాస్తులు రెవిన్యూ సిబ్బందే నింపుతారని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తును సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ప్రజావాణిలో అందజేస్తే 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం పై భరోసా పెరుగుతుందని, అధికారుల్లో కూడా జవాబుదారీతనం పెరిగి తద్వారా మేలైన సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానీరెడ్డి, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు, ఐబి డిఇ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రాబడి పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలి..!

## – ఆర్ ఎమ్ కె. జానీరెడ్డి



**మిర్యాలగూడ జూలై 30:–**

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కిలో మీటర్ రాబడి, ఆక్యుపెన్సీ రేట్ ను పెంచాలని నల్లగోండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జాని రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ముందున్న మహా ఛాలెంజ్ పై ముఖ్యమైన సూచనలు చేశారు.శ్రావణమాసం ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ముందుగానే సన్నాహాలు చేసుకోవాలన్నారు. ఛార్జీలు చెల్లించే ప్రయాణికుల సంఖ్యను మెరుగుపరచడం చాలా అవసరమన్నారు. ఆర్టీసీ ప్రతిష్టను కాపాడుకునే విధంగా, ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్ల ప్రవర్తన ప్రయాణికుల పట్ల మర్యాదగాఉండాలన్నారు.ముఖ్యంగా ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డిపోను ప్రమాద రహిత డిపోగానిలుపు కోవాలన్నారు.టూరిజం ప్యాకేజీ గురించి ఎక్కువగా ప్రజలకు వెళ్లే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. సూచనలను అన్ని పాటించి డిపో కిలో మీటర్ కు ఆదాయం (ఇపికె)ఆక్యుపెన్సీ రేట్ ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ రాం మోహన్ రెడ్డి, ఆర్ ఐ భారతి బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3 న జరిగే వైశ్య రాజకీయ రణభేరి నీ విజయవంతం చేద్దాం



**తుంగతుర్తి, జులై 30,(ప్రజా జ్యోతి):**

ఆగస్టు 3 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యం లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమంను విజయవంతం చేద్దాం అని ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఈగ నాగన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వెంపటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహం ఎదుట వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాల్సిందేనని అన్నారు. మొదటిసారి తుంగతుర్తి మండల కేంద్రానికి వెంపటి వెంకటేశ్వర్లు రావడంతో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో, సంఘం సభ్యులు ర్యాలీతో, ఎదురెళ్లి టపాకాయలు పేల్చి, ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, జిల్లా సంయుక్త కార్యదర్శి నూనె . నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి.



**నాగారం జూలై 30 ప్రజా జ్యోతి.**

ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావుపిలుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం నాగారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించి ,ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.రాష్ట్ర జనాభాలో 3% ఉన్న ఆర్యవైశు ్యలకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని అన్నారు.. రాజకీయ పక్షాలు స్థానాలను కేటాయించనప్పటికీ ఆర్య వైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని సూచించారు. అన్ని రాజకీయ పక్షాలు స్థానాల కేటాయింపులో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించేంతవరకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ఆగస్టు 3 న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరికి నాగారం మండలము నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై సభను విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూనె నాగన్న, బండారి రాజు, సోమల్లు , నాగారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్ , ఉపాధ్యక్షుడు బుక్క శ్రీనివాస్, కార్యదర్శి గజ్జం శివాజీ, శ్రీ మూర్తి ,శివప్రసాద్, నాగయ్య యాదగిరి రమేష్, వెంకన్న, శ్రీనివాస్ శ్రీరంగం ,యాదగిరి ,సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ జంగాల కృష్ణయ్య




**నిడమనూరు, జూలై 30,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య బుధవారం పరిశీలించారు. ఇటీవల జరిగిన మరమ్మత్తు, ఆధునీకరణ జరిగిన పనులను పరిశీలించారు.. బోధనాభ్యసన సామాగ్రి, బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థులను బొమ్మలు చూపించి గుర్తించమని మానసిక దివ్యాంగులను ప్రశ్నించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట మండల విద్యాధికారి లావురి వెంకన్న,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్,ఐఈఆర్ టి జి వెంకటేశ్వర్లు , తదితరులున్నారు.



# యువ చైతన్య సైకిల్ యాత్ర మంచి పోగ్రాం

## పోస్టర్స్ ఆవిష్కరించిన సి ఐ లు

**మిర్యాలగూడ,జూలై 30, (ప్రజాజ్యోతి):**

చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ కోరారు. చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్లను బుధవారం సాయంత్రం ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు సిహెచ్.మోతిరామ్, జి.సోమ నర్సయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ప్రధానంగా గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సెల్ఫోన్ ఆయా యాప్లలో బెట్టింగ్ వేసి డబ్బులను పోగొట్టుకుంటున్నారని తీరా అవమానాలు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారని చెప్పారు. యువత చెడు అలవాటకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 31న యువ చైతన్య సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలానికి చేరుకుంటుందని ఆయా గ్రామాలలో పర్యటించి రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2న మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు అధిక సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ మోతీరామ్ మాట్లాడుతూ యువతలో




చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం, వదుద్ నాగేంద్రప్రసాద్, బాబునాయక్, పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్ ఉన్నారు.




# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## –డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు.

హుజూర్ నగర్ జూలై 30 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు కోరారు. బుధవారం స్థానిక ఎస్టీ బాలురు హాస్టల్‌ను సందర్శించి వారు ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ పట్టణ కమిటీ సభ్యులు శంకర్, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..

## కీలక అంశాలపై చర్చ

**హైదరాబాద్:**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొంది ంచారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# సింధూ జలాల ఒప్పందం...

**కీలక ప్రకటన చేసిన జై శంకర్**

**సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి**

**నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన**

**నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య**

**హైదరాబాద్:**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరు ద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసా గుతుందని తేల్చి చెప్పారు. సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయో జనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

## మొత్తం 70 గేట్లను ఎత్తిన అధికారులు

**విజయవాడ,**

కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో.. మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు..

# శిథిలావస్థలో నిడమనూరు పోలీస్ స్టేషన్

## –త్వరలో మండల కాంప్లెక్స్ భవనంలోకి పోలీస్ స్టేషన్ తరలింపు

**నిడమనూరు,జూలై 30 (ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలో పోలీసే స్టేషన్ భవనం శిథిలావస్థలకు చేరుకుంది. దీంతో కొద్ది రోజుల్లో మండల కాంప్లెక్స్ భవనంలో కి పోలీస్ స్టేషన్ ను తరలించనున్నారు. మూడుదశాబ్దాల క్రితం నిర్మించిన భవనం కావడంతో తరచుగా పైకప్పు పెచ్చులు





ఊడిపడుతూ ప్రమాదకరంగా మారింది. సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సిబ్బంది విధులు నిర్వహిస్తున్నదుస్థితి ఏర్పడింది. ఎప్పుడు కూలుతుందోనని ఇటు సిబ్బంది ఆటు స్టేషన్లకు వచ్చే ప్రజలు సైతం భయాందోళనకు గురవుతున్నారు. భవనం శిథిలావస్థకు చేరడంతో కొంత భాగాన్ని వినియోగించడమే మానేశారు. ఇటీవల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసేందుకు వచ్చిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు స్థానిక ఎస్ఐ ఉప్పు సురేష్ స్టేషన్ పరిస్థితి వివరించారు. దీంతో భద్రత దృష్ట్యా సురక్షిత భవనంలోకి పోలీస్ స్టేషను మార్చాలని సూచించారు. పైగా నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో శిథిలమైన పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడం ఇబ్బందిగా ఉంది. 1994లో అప్పటి వ్యవసాయ మంత్రి కుందూరు జానారెడ్డి, అప్పటి ఎస్పీ గోపినాథ్ రెడ్డి పోలీస్ స్టేషన్లకు పక్కా భవనాన్ని ప్రారంభించారు. స్టేషన్ తో పాటు పోలీస్ క్వార్టర్స్ కూడా శిథిలవస్థకు చేరాయి.. దీంతో కలెక్టర్ అనుమతితో మండల కేంద్రంలోని మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి స్టేషను మార్చనున్నారు. ఈ మేరకు మండల కాంప్లెక్స్ భవనంలో ఏర్పాట్లు చేస్తున్నారు. భవనం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, ఆపరిశుభ్ర వాతావరణాన్ని శుభ్రం చేయించారు. త్వరలో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి స్టేషన్ ను మార్చి అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నారు. కాగా ఇదే భవనంలో పదేళ్లుగా మున్సిప్ కోర్టు కార్యకలాపాలు నిర్వహించారు. ఇటీవల కోర్టు నిర్వహణకు రూ. 25 కోట్ల నిధులతో పక్కా భవనం నిర్మించారు. దీంతో కాంప్లెక్స్ భవనం ఖాళీగా ఉండటంతో అందులోకి పోలీస్టేషను మార్చనున్నారు. భవనాన్ని వినియోగిస్తున్నందుకు నెలకు రూ. 12 వేలు మండల పరిషత్ అద్దె చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**చింతపల్లి జూలై 30 (ప్రజాజ్యోతి)**

రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేర్చడం జరుగుతున్నదని, తక్కిన వాటిని కూడా నెరవేరుస్తామని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇండ్లు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతున్నదని, అదేవిధంగా 9 రోజుల్లోనే 9000 కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటివి తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ,కార్డులు రానివారు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే విచారించి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో భాగంగా అన్ని వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలకు సన్న బియ్యం నిరంతరం ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా మండల స్థాయి స్టాక్ పాయింట్లు ఎప్పటికప్పుడు అధికారులు తనకి చేస్తున్నారని తెలిపారు.చౌక ధర దుకాణ డీలర్ల సమస్యలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, త్వరలోనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద సాగునీటిని విడుదల చేసినందున, అన్ని డిస్ట్రిబ్యూటరీల ద్వారా సక్రమంగా సాగునీరు అందించేందుకు ఒక ఎకరా ఎండిపోకుండా సాగునీటిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, సీజనల్ వ్యాధులు, తదితర అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్ ,తహసిల్దార్ రామకాంత్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

